ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 28 అక్టోబరు , 2025 | పేజీలు : 06

## నేడు నల్లగొండ జిల్లా సిపిఐ కౌన్సిల్ సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ జిల్లా సిపిఐ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి ఎన్నికైన పల్లా వెంకటరెడ్డి తొలిసారిగా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని జిల్లా కార్యదర్శి, ఎంఎల్ సి నెల్లికంటి సత్యం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయం (మాగ్దూమ్‌భవనం)లో జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని జిల్లా కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# మోటకొండూరు మండల అభివృద్ధికి కృషి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, రూ. 200 కోట్ల నిధులతో ఆర్ అండ్ బి రోడ్లు, లింకు రోడ్ల నిర్మాణం చేస్తున్నట్లు రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతరావులతో కలిసి సుమారు రూ.10 కోట్ల నిధులతో మంజూరైన తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాలకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా 1000 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. త్వరలో వంగపల్లి నుండి ఖపురాయిపల్లి వరకు 97 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు, కాటేపల్లి నుండి ఆలేరు వరకు, ఆత్మకూరు నుండి పల్లెపాడు వరకు, ముత్తిరెడ్డి గూడెం నుండి చందేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బీర్ల ఐలయ్యకు మోటకొండూరు మండలం గుండెకాయ లాంటిదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అయిలయ్యకు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రెండు ఆంబోతులు తిరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కాంగ్రెస్ పార్టీపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధిని చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మోటకొండూరు మండలాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిలో ఆలేరు నియోజక వర్గంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ని ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు భాస్కరరావు, వీరారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, హౌసింగ్ పిడి విజయ్ సింగ్, ఆర్ అండ్ బి ఎస్ఈ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు అయినాల చైతన్య రెడ్డి, విమల, మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, తహసిల్దార్ నాగా దివ్య, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ పాల్గొన్నారు.



## మద్యం దుకాణాలకు లాటరీలు

### లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ ప్రభుత్వం మద్యం పాలసీలో భాగంగా రెండు సంవత్సరాలకుగాను ప్రకటించిన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మద్యం టెండర్ల లాటరీ ప్రక్రియ సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈ లాటరీ ప్రక్రియలో పాల్గొని లాటరీలను తీశారు. జిల్లాలో మొత్తం 82 షాపులకు 2779 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో భువనగిరి సర్కిల్ పరిధిలో ఒకటవ నెంబర్ షాపుకు 36 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ షాపుకు భువనగిరికి చెందిన నక్కల శ్రీనివాస్‌కు టోకెన్ నెంబర్ 15కు దక్కింది. రెండవ నెంబర్ షాపుకు 31 మంది దరఖాస్తు చేసుకున్నారు. దిడ్డికాడి శ్రవణ్ కుమార్ టోకెన్ నెంబర్ 3కు దక్కింది. జిల్లాలో అత్యధిక దరఖాస్తులు వచ్చిన రామన్నపేట ఎల్లం బావి షాపుకు ఆరో నెంబరు లాటరీ అండాలు అనే మహిళకు వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

### కొనుగోలు కేంద్రాల ఎపిఎం, సెంటర్ ఇన్‌చార్జిలకు షోకాజ్ నోటీసులు: నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ :** వానా కాలం ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.సోమవారం ఆమె కనగల్ మండలం, పగిడిమర్రిలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడవడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపిఎం, సెంటర్ ఇన్చార్జి లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పదేపదే హెచ్చరించినప్పటికీ నిర్లక్ష్యం వహించినందుకుగాను పై చర్యలు తీసుకున్నారు. ధాన్యం సేకరణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. పగిడిమర్రిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సరైన స్థలంలో లేనందున తక్షణమే ఇతర ప్రదేశానికి మార్చాలని, ఇందుకుగాను అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని తహసిల్దార్ పద్మను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరీక్షించాలన్నారు. ధాన్యాన్ని కొని తూకం వేసిన తర్వాత జాప్యం చేయకుండా వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. జాప్యం చేస్తే అటు రైతుకు, ఇటు మిల్లర్లకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మిల్లర్లు కూడా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు.ఆమె వెంట డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్ఓ వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో, ఏపిఎం, తదితరులు ఉన్నారు.



# హరీష్ రావుపై పోలీస్ స్టేషన్లో ఎంపి చామల ఫిర్యాదు

### ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు ఆధారంగా విచారణ చేపట్టాలని ఎంపి ఫిర్యాదు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపి సంతోష్ రావు, బిఆర్ఎస్ నేత నవీన్ రావులు తెలంగాణ సంపదను దోపిడీ చేశారని ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణల ఆధారంగా విచారణ చేయాలని యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో సోమవారం స్థానిక ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ తనయురాలు ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నిర్మాణంలో భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని తెలంగాణ సంపదను దోపిడీ చేశారని నిర్ధారించారని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం గాడిలో పెడుతున్నదని అన్నారు. బిఆర్ఎస్ చేసిన తప్పులను సరిదిద్దుతున్న ప్రజా ప్రభుత్వం పై చిల్లర మల్లర విమర్శలు చేయడం హరీష్ రావు మానుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారని హరీష్ రావును నిలదీశారు. దొంగే దొంగ దొంగ అని అర్చినట్టుగా తెలంగాణ సంపదను దోపిడీ చేసిన హరీష్ రావు ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకుల దోపిడీని భరించలేకనే తెలంగాణ ప్రజలు మార్పు కోరుకొని బీఆర్ఎస్‌ని ఇంటికి పంపించిన వారిలో కొంచెం కూడా పశ్చాతాపం కనిపించడం లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతే పార్టీ భూస్థాపితం అవుతుందన్న భయంతో కాంగ్రెస్ పార్టీ పై చిల్లరగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. వారి వెంట డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు, ఇంజ నరేష్, మంగ సత్యానారాయణ, భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యాసంగి బోనస్ డబ్బులు వేయాలి

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** యాసంగి బోనస్ డబ్బులు రైతులకి తక్షణమే వేసి ఖరీఫ్ వడ్లను తీసుకోవాలని మండలంలోని రామలక్ష్మిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకనటలో డిమాండ్ చేశారు. రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని యాసంగి వడ్లకు ఇంత వరకు వేయలేదని దీనికి ప్రభుత్వ వైఫల్యమా లేక అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పేర్కొన్నారు.

## పోలీసుల సైకిల్ ర్యాలీ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా మండలంలో పోలీసులు పోలీస్టేషన్ నంచి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలి నిర్వహించారు. ప్రజలకు అమరవీరుల సేవల గురించి, వారు చేసిన త్యాగం గురించి వివరించారు. పోలీసు సంస్కరణల గురించి, ప్రజలకు, పోలీసు వారికి ఉన్న సంబంధాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ డి.రాంబాబు, సిబ్బంది ఎం.సురేందర్, ఏఎస్ఐ రాంబాబు, కమలాకర్, డి.స్వామి, లింగస్వామి, కవిత, మండల నాయకులు అక్రమ్, పృద్వీ, జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శివప్రసాద్‌కు తెలుగు మాతృశ్రీ సేవా పురస్కారం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందని యువ కవి, రచయిత గుండాల శివ ప్రసాద్ సాహిత్యరంగంలో చేస్తున్న విశిష్ట కృషికి గాను తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ వారు ఆయనకు మాతృశ్రీ సేవా పురస్కారం అందించారు. సంస్థ నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని కవిత గానం చేసి అందరిని విశేషంగా ఆకర్షించారు.

## విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన కన్నెబోయిన నరసింహారెడ్డి తండ్రి శంకరయ్య వారు మధ్యాహ్నం పశువులను మేపుతున్న సందర్భంలో తెగిపడిన విద్యుత్ తీగలను రెండు గేదెలు తాకడంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయని, మృతి చెందిన రెండు గేదెల విలువ సుమారు రూ.1.20లక్షలు ఉంటుందని, విద్యుత్ అధికారులు స్పందించి తమకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.



## ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలో పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో పనులు చేయాలని మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంత రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఇప్పటి వరకు త్రొవ్వి పెట్టిన ప్రాంతాలలో గ్రావెల్ డస్ట్ పోసి లెవలింగ్ చేయాలని, ఇక ముందు అండర్ గ్రౌండ్ కొరకు రోడ్డు మధ్యలో త్రొవ్వేటప్పుడు మంచినీటి పైపులైన్ డ్యామేజ్ కాకుండా ఏజెన్సీ వారు కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు డ్యామేజి చేసిన నీటి సరఫరా పైపులైన్, జంక్షన్ పనులను, మ్యాన్‌వల్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రజలు అండర్ గ్రౌండ్ నిర్మాణము పనికి సహకరించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పట్టణంలో నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, పైపులైన్ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇఇ యమ్ కిరణ్, డిఇలు సత్యారావు, రమాదేవి, ఏఇలు బండి అనిల్, తిరుమలయ్య, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, రంజిత్, సయ్యద్ సమ్మి, ఏజెన్సీ సిబ్బంది, మున్సిపల్ లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** భారతదేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై న్యాయవాది దాడిచేసి నేటికి చట్టపరమైన శిక్ష ఖారారు కాకపోవడాన్ని నిరసిస్తు నవంబర్ 1వ తేది హైద్రాబాద్ నగరంలో నిర్వహించు దళిత ఆత్మగౌరవ మహాప్రదర్శనను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఇంచారి బచ్చలకూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణ ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన నియోజవర్గ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ఎన్నడు, ఎప్పుడు, ఎక్కడ జరుగన్నట్లుగా మంద కృష్ణమాదిగ అధ్వర్యంలో నిర్వహించు మహాప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల బారీగా తరలించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు, రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, కర్ల విజయరావు, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, పిడమర్తి చిన్నవెంకట్రావ్, మల్లెపంగు సూరి, కొండపల్లి సూర్యాప్రకాష్, ఆకారపు కొండలు, కుదుముల శ్రీను, ఎస్‌కె మౌలానా, కాంపాటి సోమయ్య, నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి చివరి వారంలో ఇంటర్ పరీక్షలు



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి చివరి వారంలో జరుగుతాయని ఇంటర్‌మీడియెట్ బోర్డు డిప్యూటి సెక్రటరీ భీమ్ సింగ్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లాలోని వివిధ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులు అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇంటర్‌బోర్డు కమీషనర్ కృష్ణ ఆదిత్య సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని కళాశాలలను పరిశీలిస్తున్నామన్నారు. నవంబర్ నుండి డిసెంబర్ వరకు ప్రత్యేకంగా విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. జనవరిలో పునర్చరణ తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను సిద్ధం చేస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థులేనని వారి కోసం ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించేందుకు ప్రయోగాత్మకంగా ఉమ్మడి జిల్లాలోని అన్ని కళాశాలలను ఎంపిక చేశామన్నారు. త్వరలో డిజిటల్ బోర్డులు మిషనరీ సామాగ్రి సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మారం హరిప్రసాద్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, దశరథ, అశోక్, నాగార్జున, లక్ష్మయ్య, లింగయ్య, సైదాచారి పాల్గొన్నారు.

## పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వినతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు గడుస్తున్నా బడుగు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలు విద్యనభ్యసించేందుకు హైవే రోడ్డు దాటి నాలుగు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. కాలనీలో 2వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని చెప్పారు. పేద వర్గాలకు చెందిన పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోని పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయమై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి సహకారంతో పాఠశాల ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగిందన్నారు. వినతి పత్రం అందచేసిన వారిలో అంబటి వెంకటకృష్ణ, భాస్కర్, రాచూరి భిక్షం, ప్రశాంత్‌లు ఉన్నారు.




## సామాజిక సేవతో వ్యక్తిత్వం అభివృద్ధి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సామాజిక సేవ ద్వారానే మన వ్యక్తిత్వం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంజీ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి.మద్దిలేటి అన్నారు. సోమవారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సిరిపురం, ఎల్లంకిలో ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సమాజ సేవ చేస్తూనే తమ వ్యక్తిత్వ అభివృద్ధిని సాధించుకోవచ్చని అన్నారు. మన ద్వారా కొంతవరకైనా సమాజంలో మార్పు రావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.అనిత, టి.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, అకడమిక్ కోఆర్డినేటర్ జెసి.బాబు, కిషన్, వెంకటేష్‌గౌడ్, నీలిమా, సునీత, బ్రహ్మం, కరుణాకర్, అమర్, నరేష్, ఆంజనేయులు, రాధిక, రవి పాల్గొన్నారు.

## ధాన్యం కాంటాలు మొదలుపెట్టాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కాంటాలు మొదలుపెట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండలంలోని బండరామారం గ్రామంలో ఐకెపి సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు దాటినప్పటికి కాంటాలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలకు మిల్లులు అలాట్ చేయకుండా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, జటంగి బక్కయ్య, రేగటి రాములు, గడ్డం సూరయ్య, కోరుకొప్పుల ఉప్పలయ్య, వెంకన్న, యాకస్వామి, సోమన్న, మహిళా రైతులు పాల్గొన్నారు.

## కంది సూర్యనారాయణ-సుగుణ దంపతులకు జీవన సాఫల్య పురస్కారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ధన్వంతరి పరివార్ తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ధన్వంతరి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో బాగంగా వైద్య రంగ అభివృద్ధిలో జిల్లా కేంద్రానికి చెందిన కంది సూర్యనారాయణ చేస్తున్న వైద్య రంగ, సామాజిక సేవలకు గుర్తింపుగా కంది సూర్యనారాయ సుగుణ దంపతులను చత్తీస్ గౌడ్ వైశాలి ఎమ్మెల్యే రి కేస్ సెన్, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అబివృద్ధి సంస్థ చైర్మన్ రుద్రకోటి సదాశివంల ఆధ్వర్యంలో సన్మానించి వారికి జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫసర్ ఎం బాగయ్య, అసల్క్ ర్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అభయ్ శ్రీరామ్, ధన్వంతరి పరివారం బృందం,దుగ్యాల అశోక్, దుగ్యాల ప్రేమ్ నాథ్, నేలపట్ల చంద్రశేఖర్, కంది హనుమాన్ ప్రసాద్, కపిల్ ప్రసాద్,సాయి తేజ, మంజుల, కవిత, ఉల్లాస్ పాల్గొన్నారు.





## స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/హాలియా:** పేరూరులోని శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా చేపట్టారు. సోమవారం పేరూరు దేవస్థానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, కార్యనిర్వాహ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరింది. శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్గా రిక్కల కొండారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కొండారెడ్డి ఈ దేవస్థానానికి రెండోసారి చైర్మన్ గా ఎన్నిక కావడం గమనార్హం. దేవస్థానం ధర్మకర్తలుగా ఎడవల్లి సునీత, కొండోజు సైదాచారి, దుండిగల నరసింహ, జానపాటి వెంకన్న, రమావత్ పాండు నాయక్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరు నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హమాలీలకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా మహాసభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో పనిచేసే హమాలీ కార్మికుల జీవితం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు వెంటనే వెల్ఫేర్ బోర్డును ఏర్పాట చేసి అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. అదేవిధంగా ఐకేపీల్లో పనిచేసే హమాలీలకు ప్రభుత్వమే కూలీ అందించాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేస్, సలీం, సత్తయ్య, తిరుపతి రామ్మూర్తి, గౌతం రెడ్డి, అవుతా సైదయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో మాజీ ఎమ్మెల్యే సతీమణి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలను కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి ధర్మారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. త్రికుటేశ్వరాలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి, నామేశ్వర ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి అర్చకులకు దీపదానం చేశారు. వారి వెంట మాలతి, రేణుక ఉన్నారు.



# పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రాబోయే రెండు రోజులు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గింజ కూడా తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఎన్ఐసి హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రతి కార్యాలయంలో ఒక రిజిష్టర్ నిర్వహించి దానిలో నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వారం రోజుల్లో పరిష్కరించాలని లేనియెడల ఎందుకు పరిష్కారం చేయలేరో కారణాలు అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. రాబోయే రెండు రోజులు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులను అవగాహన పరచాలని, ధాన్యం



కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడవకుండా తగినట్లు ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 36 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, సిపిఓ కిషన్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు నరసింహారావు, దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్ నాయక్, హౌసింగ్ పిడి సిద్ధార్థ పాల్గొన్నారు.

# పాముకాటుకు గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తీవ్ర విష పాము కాటుకు గురై 15 రోజులుగా హైదరాబాద్ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చెక్క రమేష్(30) తండ్రి పాండు పోచంపల్లి పట్టణ కేంద్రం గాంధీనగర్‌లోని పదవ వార్డుకు చెందిన ఒక ప్రధాన పార్టీ ముఖ్య కార్యకర్త. వృత్తి రీత్యా ఫోటో గ్రాఫర్. ఈ నెల13వ తేదీన ఉదయం పొలం పనుల కోసం బయలుదేరిన మృతుడు గుర్తించని తీవ్ర విషపూరిత పాముకాటుకు గురయ్యాడు. వెంటనే కళ్ళల్లో మైకం కమ్మినట్లు కావడంతో స్పృహ కోల్పోయి పడిపోయి తేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లగా యాంటీ స్నేక్ వ్యాక్సిన్ ఇచ్చినప్పటికీ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కొన్ని రోజుల చికిత్స అనంతరం పాము విషం శరీరం అంత విస్తరించి రక్తం ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వైద్యులు డయాలసిస్ చేశారు. మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రెండు వారాలుగా మృత్యువుతో పోరాడి సోమవారం మృతి చెందాడు. దీంతో గాంధీనగర్ వార్డులో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడికి ఒక బాలుడు(5) ఉన్నాడు. మృతుని భార్య గర్భవతి. కళ్ళ ముందు అందరిలాగా పార్టీ కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తూ అందరితో సన్నిహితంగా మెలుగుతూ జీవనం సాగిస్తూ ఉండే వ్యక్తి కావడంతో పట్టణ వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున యువకులు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబాన్ని పోషించే యజమాని మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యుల రోదన ఆకాశాన్నింటింది.

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బకాయిలు చెల్లించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బకాయిలు ఇప్పించే ఆదుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఎస్ రామకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. 2024 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఉద్యోగ విరమణ పొంది 19 నెలలు గడిచినప్పటికీ తమకు న్యాయంగా రావలసిన గ్రాటియూటీ, కమ్యూటేషన్, జిపిఎఫ్, జిఐఎస్,టీఎస్ జివిఎల్ఐ, లీవ్ ఇన్ క్యాష్ మెంట్, పి ఆర్ సి బ కాయలు ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 63 సంవత్సరాల వయసులో తాము ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలతో పిల్లల వివాహాలు



చేయలేక బ్యాంకు అప్పులు కట్టలేక అనేక అవస్థలు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు. ధర్నా అంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కే.గణేష్,టి.నరసింహ,జి శ్రీనివాసులు,సిహెచ్ సదానందం,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఎస్ రాములు,బి సుజాత,ఎండి. ముజుబుద్దిన్ అలీ ఖాన్,యాదగిరి,కృష్ణారావు తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు ధాన్యానికి నష్టం కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ శ్రీకాంత్ ఆదేశించారు. సోమవారం మండలంలోని తిమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలను రైతులు అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు ఎగుమతి చేసే మిల్లులకు వెంటనే పంపించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ఆర్ఐ పాటి వెంకట్‌రెడ్డి, నిర్వాహకులు విజయ, రైతులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి సంతలో వింత షాపు

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం అబద్దాల ఆరు గ్యారెంటీల అభయహస్తం కార్డులను ప్రజలకిచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఏ ఒక్క గ్యారెంటీ పూర్తి చేయకుండా ప్రజలను, రైతులను మోసం చేసిందని తెలియజేస్తూ తుంగతుర్తి సంతలో వింత షాపు పెట్టారు. తుంగతుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో వినూత్నంగా పెట్టిన వింత షాపులో ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తునికి సాయిలు, గోపగాని రమేష్, గునగంటి యాదగిరి, కోరుకొప్పుల వెంకన్న, గడ్డం సోమేష్, షేక్ జానీ, కేతావత్ శంకర్ నాయక్, ఆకారపు భాస్కర్, చల్లా రమేష్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో రామాచారి దుర్మరణం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో గుజ్జ గ్రామానికి చెందిన చెన్నోజు రామాచారి (28) కరెంట్ షాక్‌తో దుర్మరణం చెందాడు. ఈ ఆకస్మిక మరణంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి రామాచారి కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా చలమల్ల మాట్లాడుతూ రామాచారి కష్టపడి తన కుటుంబాన్ని పోషణ కోసం కష్టపడేవాడని, అనుకోకుండా కరెంట్ షాక్‌తో కోల్పోవడం తీవ్రమైన విషాదం అని అన్నారు. సమాజంలో సహాయం చేసేది మనందరి బాధ్యత అని మాట్లాడారు.

## యూనిటీ పిజి కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ డేను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమ చందు, పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి శ్రీనివాస్, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ అనేక ఉద్యోగ అవకాశాలు పారిశ్రామిక అవకాశాలు ఎదగడానికి ఎంబీఏ కోర్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కళాశాల ఏవో పి.సునీత, హెచ్వోడి జి.సురేష్, ఉపాధ్యాయ బృందం వి.రాధ, సంపత్, నాగరాణి, డివి యమునా, ఉమా, క్రాంతి, పీ.లతా, అనూష , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రెండు తులాల బంగారం చోరీ

**ప్రజాపక్షం/అర్వపల్లి** : బంగారం ధరలు రోజు రోజుకు ఆకాశానికి తాకినట్టుగా ఒకవైపు పెరుగు తుంటే మరోవైపు అంతే మోతాదులో బంగారం దొంగతనాలు పెరిగిపోతున్నాయి. మండల కేంద్రంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఓ ఇంట్లోకి చొరబడి రెండు తులాల బంగారు గొలుసును దోచుకెళ్ళారు. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మేకల రాంబాబు ఇంట్లో ఆదివారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో దుండగులు ఒకరు బైక్‌పై ఉండి మరొకరు ఇంట్లోకి వచ్చి బీరువాను తెరిచి బీరువాలో ఉన్న నెక్లెస్‌ను తీసుకుంటున్న సమయంలో శబ్దం కావడంతో మేల్కొని అరవడంతో పరారైనట్లు తెలిపారు. ఏఎస్ఐ మేకల రాములు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## సతీష్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గత శనివారం గుర్రంపోడు మండల పరిధిలోని జునూతుల గ్రామం స్టేజి వద్ద రోడ్డు ప్రమాదంలో క్యూ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రిపోర్టర్ ఆడెపు సతీష్ తండ్రి వెంకటయ్య మరణించాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు, ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న సోమవారం చరవాణి ద్వారా ఆడెపు సతీష్‌తో మాట్లాడి ప్రమాదం జరగడానికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నాడు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని, అధైర్య పడవద్దని సతీష్‌కు భరోసా ఇచ్చాడు.

## అయోడిన్‌పై అవగాహన



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : అయోడిన్ యొక్క ప్రాముఖ్యం, లోపం వలన కలిగే సమస్యల గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవల్సిన అవసరం ఉందని డిప్యూటీ డెమో వి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం యుపిహెచ్‌సి అంబేద్కర్‌నగర్, ఎంజెపిటిపిసిడబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో అయోడిన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ లోపం వలన తక్కువ బరువుతో శిశువుల జననం, మందబుద్ధి కలిగిన పిల్లలు పుట్టడం, పిల్లల్లో వయస్సుకు తగిన బరువు పెరగకపోవడం, అంగవైకల్యంతో పిల్లలు పుట్టటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఏఎన్ఎం పుష్ప, కమ్యూనిటి ఆర్గనైజర్ రవి పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం పూజలు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాసరాబాద్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహశీల్దార్ రోడ్‌లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీసంతోషిమాత దేవాలయంలోని శ్రీసత్యసాంబశివ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామి వారి గర్భగుడిలోకి ప్రవేశించి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం, శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశ పూజ, దీప పూజలు నిర్వహించారు.

# కబ్జాకోరల్లో స్మశాన వాటిక

### న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కలసిన దళిత కుటుంబాలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** ఉమ్మడి మండలం ఇసుక బాయి గూడెం లో స్మశాన వాటికను కొంతమంది కబ్జా చేశారని ఇసుక బాయి గూడెం దళిత సామాజిక వర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఇసుక బాయి గూడెం గ్రామస్తులు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఇసుక బాయి గూడెంలో ఊరు మొత్తానికి కలిపి ఒక స్మశాన వాటిక ఉండేదని ఆ స్మశాన వాటికలోకి మాల, మాదిగలను రానివ్వకుండా దాడులకు గురి చేస్తూన్నారని అన్నారు, స్మశాన వాటిక చుట్టూ ఉన్న అగ్రకుల వ్యవసాయదారులు దానిని కబ్జా చేశారన్నారు. దాంతో మాల మాదిగలకు ఆ గ్రామంలో స్మశాన వాటిక కరువైంది, దళిత కుటుంబాలకు చెందిన వారు మరణిస్తే సొంత పొలాల్లో ఊరు వెంట రోడ్డు పక్కన బొందలు తీసి ఖననం చేస్తున్నారు,దారిద్ర రేఖకు దిగువుగా ఉండి తినేందుకు తిండి కూడా లేని మాల,మాదిగల కుటుంబాల సభ్యులు మరణిస్తే ఎక్కడ పెట్టాలని గత కొంతకాలంగా అధికారుల చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కాకపోవడం గమనార్హం.గత్యంతరం లేక జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తమ గోడును చెప్పుకున్నారు.వెంటనే స్పందించిన కలెక్టర్ దళిత సామాజిక వర్గం లో స్మశానవాటికలు లేకపోవడం పై మండిపడ్డారు. ఆ గ్రామంలో వెంటనే స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య,సామ వెంకన్న, ప్రభాకర్, మేడి మల్లా కి, వెంకన్న, మేడి సుందర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకు ఒరిగిన వరి



**ప్రజాపక్షం/చింతలపాలెం** : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో ఈ మధ్యన కురిసిన భారీ వర్షానికి ఉమ్మడి మండలాలు అయినటువంటి మేళ్లచెరువు, చింతలపాలెం మండలంలోని రైతులు వరి, పత్తి, మిర్చి వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. చింతలపాలెం గ్రామానికి చెందిన వీరం రెడ్డి మోహన్ రెడ్డి తనకున్న మూడు ఎకరాలలో వరి సాగు చేశాడు. గతంలో పత్తి, మిరప పంటల ద్వారా తీవ్ర నష్టాన్ని చవిచూసి గిట్టుబాటు ధర లేక కొత్తగా వరి పొలం వేశాడు. ఎంతో ఆశతో వరి పొలం వేసి పంట బాగా పండి కోతకు రాగా ప్రకృతి వైపరీత్యంతో నేలార్పణం కావడంతో రైతు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఉమ్మడి మండలాల్లో పత్తి తీసే సమయంలో గత రెండు రోజులు నుంచి అధిక వర్షాలు కురవడంతో పత్తి గింజలు మొలకలు రావడం, పత్తి రంగు మారటం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగు మారిన పత్తిని దళారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తారని దీంతో తీవ్ర నష్టం తప్పదని ఆందోళనలో ఉన్నారు. సిసిఐ కేంద్రాలలో పత్తికి మద్దతు ధర వస్తుందని చెప్పినా వాటిని నేటికి తెరవకపోవడంతో రైతులు దళారులకే అమ్ముకోవల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. రైతులకు తేమశాతంతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేసే విధంగా నష్టపోయిన పత్తి, మిర్చి, వరి పొలం రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం తిరిగి ఎకరాకు రూ.25వేలు చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రతిష్ఠాత్మక ఎన్బీఏ టైర్1 అక్రిడిటేషన్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలుగు రాష్ట్రాల్లోనే విజ్ఞాన్ యూనివర్సిటీ ఉత్తమ ప్రోగ్రామ్స్‌గాను ప్రతిష్ఠాత్మక ఎన్బీఏ టైర్1 అక్రిడిటేషన్ లభించిందని భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఆ యూనివర్సిటీ వైస్ చాన్సర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థలకు జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను నిర్ధారించే నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్బీఏ) నుంచి విజ్ఞాన్ యూనివర్సిటీలో అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్స్కు టైర్1 అక్రిడిటేషన్ లభించడం మరింత ప్రోత్సాహాన్ని మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ మొదటి నుంచి విద్యా నాణ్యత, పరిశోధనలో ప్రతిభ, సామాజిక బాధ్యత ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్స్కు ఎన్బీఏ టైర్1 అక్రిడిటేషన్ పొందడం ద్వారా విజ్ఞాన్ విద్యా ప్రమాణాలకు, బోధనా నాణ్యతకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. ఇది మా విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు అరుదైన ఘనత సాధించడంలో కృషి చేసిన ఐక్యూఏసీ సిబ్బందిని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘనా కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## ప్రజావాణి ద్వారా ఫిర్యాదుదారులకు మేలు

**ప్రజాపక్షం/నల్లగొండ** : ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి విద్యార్థులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన ఫిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రానికి వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.కాగా ఈ సోమవారం మొత్తం (98)ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (53) రెవెన్యూ శాఖకు (45)ఫిర్యాదులు వచ్చాయి.గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,దేవరకొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## గ్రేడ్-1 సూపర్‌వైజర్‌గా నిహారిక



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టులో గ్రేడ్1 సూపర్‌వైజర్‌గా ఐటిపాముల నిహారిక సోమవారం ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు నియామకపత్రాన్ని అందించి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖలో భర్తీ చేసేందుకు టీజీపీఎస్‌సీ ప్రత్యేక రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడించి శాఖకు అప్పగించగా నల్లగొండ జిల్లాకు 11 మందిని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆయా ప్రాజెక్టులకు కేటాయించారు. ఈ సందర్భంగా సీడీపీవో మమత మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఒక సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉండేదని, ప్రస్తుత నియామకంతో సరిపోను సూపర్‌వైజర్లు ఉన్నారని అన్నారు. అదేవిధంగా అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్ల పోస్టుల ఖాళీలు ప్రభుత్వానికి నివేదించిత ఉన్నామని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో నాణ్యమైన గుడ్లు, పాలు, బాలామృతం, భోజనం, పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థినికి చేయూత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల వెంకటయ్య సైదమ్మల చిన్న కుమార్తె తేజశ్రీ ఇటీవల నీట్ కౌన్సిలింగ్‌లో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని వివిధ సామాజిక మాధ్యమాలలో వచ్చిన కథనాలను చూసి స్పందించిన మహా ఆది సేవా సంఘం సభ్యులు విద్యార్థిని తేజశ్రీకి సోమవారం పుస్తకాల ఖర్చుల నిమిత్తం రూ. 20వేలను విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా మాస్ సభ్యులు మాట్లాడుతూ చదువులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వారు తమ ఫోన్ నంబర్‌ను 8520992269, 9010730380కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ సభ్యులు డా. గంధం నాగయ్య, డా. వంగూరి రమేష్, శ్రీను, శైలేందర్, బాలరాజు, పద్మ, నిర్మల, పంది వెంకటయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు డేవిడ్ కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/నిడమనూరు:** తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు వెనిగండ్ల మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోలే డేవిడ్ మాజీ సీఎల్పి నాయకుడు కుందూరు జానారెడ్డి,నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయన అనుచర వర్గంతో పాటు వెనిగండ్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్‌లు ముదిగండ్ల నాగయ్య ,చింతమల్ల పాండురంగయ్య ,పలుపురు వార్డు మెంబర్లు తోపాటు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పోలే డేవిడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై జానారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.పెద్దలు జానా రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి వారి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన అన్నారు. డేవిడ్ తో పాటు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలందరికీ జానా రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల సింగిల్విండో మాజీ చైర్మన్ పసుపులేటి సైదయ్య నాయుడు, సుదర్శన్, ప్రసాద్ ఇసాక్ దితరులు ఉన్నారు.





## సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ పట్టణంలోని గాయత్రి హైస్కూల్ విద్యార్థులతో వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ సాంఘిక మాద్యమం (సోషల్ మీడియా)తో జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అపరిచిత వ్యక్తులతో పరిచయం చేసుకుని చాటింగ్‌లు మీటింగ్‌లతో జీవితాలని నాశనం చేసుకోవద్దని తెలియబరుస్తూ, విద్యార్థులతో ర్యాలి తీశారు. మీ ఉజ్వల భవిష్యత్తుకై పాటుపడుతూ, మీ తల్లిదండ్రుల మాట గౌరవిస్తూ, ఉపాధ్యాయుల మాట వింటూ, సమాజంలో తోటి వారిని గౌరవిస్తూ మీరు మీ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిస్సందేహంగా చెప్పొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 30న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్




**ప్రజాపక్షం/దేవరకొండ;** పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 30న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక భవిత కళాశాలలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8150కోట్ల స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికేట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని ప్రభుత్వ విధానాల వల్లే ఈ పరిస్థితులు ఎదురయ్యాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముత్యాల రామలింగం, మల్లేష్, సింహాద్రి, వరుణ్‌తేజ, ఆంజనేయులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులకు సీజనల్ వ్యాధుల నుండి రక్షించుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి పశువులను రక్షించుకోవాలని సూచించారు. సుమారు 186 పశువులుకు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, శ్రీను, నరేష్, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

## 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో వానాకాలం ధాన్యం సేకరణకు సంబంధించి ఇప్పటివరకు 85 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, దేవరకొండ, చండూరు డివిజన్లలో వరి పంట ఆలస్యంగా కోతకు వస్తుందని, తక్కిన కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు వివరించారు. సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటి పారుదల శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రులు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ ,మార్కెటింగ్ ,సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాకు సంబంధించి ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ ఇప్పటివరకు జిల్లాలో 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతులకు 16 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని వెల్లడించారు.పత్తి కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23 ప్రతి జిన్నింగ్ మిల్స్ ఉన్నాయని ,అందులో 9 ఎల్ 1 కేంద్రాలుగా



ఉన్నాయని ,మునుగోడు, దేవరకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుండి పత్తి వస్తుందని ,సీసీఐ నిబంధనల ప్రకారం కపాస్ యాప్ లో రైతుల ద్వారా స్లాట్ బుక్ చేయిస్తున్నామని, రైతులు 8 నుండి 12 తేమతోనే పత్తిని తీసుకువస్తున్నారని, పత్తి అమ్మకాలు సజావుగా కొనసాగేలా ఇటీవలే సీసీఐ రీజినల్ మేనేజర్ తో సమావేశం నిర్వహించామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి , పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు హాజరయ్యారు.

## యల్లారెడ్డిగూడెం చెరువుని కాపాడాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** జిల్లా కేంద్రం లో సోమవారం నిర్వహించిన జిల్లా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం సోమసముద్రం చెరువు పై జరుగుతున్న 50 ఎకరాల ప్రభుత్వ భూమి చెరువు శిఖం ఆక్రమణల గురించి అదేవిధంగా చెరువులో వెంచర్ చేసి కడీలు పాతుతున్న నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నవీన్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై అడిషనల్ కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు తక్షణమే ఇంక్వైరీ చేసి, చెరువు భూమిని కాపాడే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మన గ్రామ చెరువు మన ప్రాణాధారం రైతులకు నీరు, పశువులకు తాగునీరు, ప్రకృతికి ఆభరణం.అందరం



కలిసి చెరువును రక్షించుకోవాలని,ఎవరైనా చెరువులో ఆక్రమణకు ప్రయత్నిస్తే, గ్రామస్థులు ఎదిరించాలని నవీన్ కోరారు. చెరువు కాపాడితే ఊరు నిలుస్తుంది, జీవం నిలుస్తుందని సూచించారు. మనం అందరం చేతులు కలిపి, చెరువును శాశ్వతంగా రక్షించే దిశగా ముందడుగు వేయాలని గ్రామస్తులను కోరారు.

## సొంతిల్లు నిర్మాణం ప్రతీ ఒక్కరి కల



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇండ్లు మంజూరైన లబ్ధిదారులంతా సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేస్తే వారికి బిల్లు కూడా త్వరగా వస్తుందనిగృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని 14వ వార్డు మర్రిగూడలో నూతి లక్ష్మయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సోమవారం పిడి రాజ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకున్నందుకు లబ్ధిదారులను అభినందించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో 14వ వార్డులోని మర్రిగూడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్ బొజ్జ శంకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న, నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, జాన్ రెడ్డి, సుంకరబోయిన మధు, మర్రి సత్తయ్య, సాయి,వినేష్, వెంకన్న,సైదులు, ఇస్తారి, రాములు, సుధాకర్,రవి,సైదులు, మహేందర్,చిరంజీవి,ఎల్లేష్,లక్ష్మీనారి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా వలలో నర్సింగ్ భట్ల గంగాదేవి చెరువు కొత్తచెరువు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మత్స సహకార సంఘం నర్సింగ్ భట్ల ఆధీనంలో ఉన్న గంగాదేవి చెరువును సొసైటీ సభ్యుడైన అంబటి అంజయ్య రెండు ఎకరాలు మేర కబ్జా చేసుకొని,ప్రైవేట్ చేపల చెరువును ఏర్పాటు చేసుకొని సొసైటీ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసుకుంటూ అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ మత్స్య సహకార సంఘానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడు. దీనికి ప్రధాన కారణం ప్రస్తుతం ఎలక్టెడ్ బాడీ లేకపోవడంతో అదును చూసుకొని చెరువులు కబ్జా చేయడం జరిగింది. అధికారులు అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని చెరువును ఆక్రమించుకున్న వారి నుండి విముక్తి కలిగిస్తారని,అదేవిధంగా315 ఎకరాల 4 గుంటలు గల గంగాదేవి చెరువును,కొత్త చెరువు 225 ఎకరాల 28 గుంటలు



సొసైటీ పరిధిలో ఉన్న చెరువులను ఆక్రమించుకున్న వారు తక్షణమే చెరువు భూమిని వదిలి వెళ్లాలని లేకపోతే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవడానికి మత్స్య సహకార సొసైటీ ముందుంటుందని మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశం,మాజీ సెక్రటరీ గుండు శ్రీనులు తెలియజేశారు.

## జర్మనీలో ఉద్యోగాలకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జర్మనీలో ఆరోగ్య సంరక్షణ కార్మికులకుముఖ్యంగా నర్సులకు అధిక డిమాండ్ ఉన్నందున, జర్మనీలో చదువుకోవడానికి మరియు నర్సింగ్ 3సంవత్సరాల ఇంటర్నేషనల్ డిగ్రీని పొందేందుకు అవకాశాలను అందిస్తోంది, ఆ తర్వాత నెలకు 2 నుండి 3 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతంతో నర్సుగా ఉద్యోగ హామీ ఇస్తుంది. అభ్యర్థులు చదువుకునే సమయంలో 3 సంవత్సరాల పాటు నెలకు ఐఎన్ఆర్ రూ.1 లక్ష స్టైపెండ్,జర్మనీలో నర్సుగా రూ.3 లక్షలుజీతం, కనీసం 60 మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత మరియు 18 నుండి 28 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులు. ఎంపికైన అభ్యర్థులను జర్మనీకి పంపించే ముందు హైదరాబాద్ లో జర్మన్ భాషలో తొమ్మిది నెలల రెసిడెన్షియల్ శిక్షణ అందించబడుతుందని. ఆసక్తి గలఅర్హత గల అభ్యర్థులు తమ అప్ డేట్ చేసిన రెజ్యూమ్ వెబై సెట్‌లోదరఖాస్తు చేసుకోవాలని ఉపాది కల్పనా అధికారి ఎన్. పద్మ సూచించారు.

## క్యాండిల్ ర్యాలీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా వారి త్యాగాలకు గుర్తుగా శ్రద్ధంజలి ఘటిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు జిల్లా ఎస్పి కె నరసింహ తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని పిఎస్ఆర్ సెంటర్ నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. పోలీసు త్యాగాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు ప్రసన్నకుమార్, నరసింహచారి, సిఐలు రాజశేఖర్, రామారావు, ఎస్ఐలు శివతేజ, సురేష్, సాయిరాం పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్‌లోనే స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ప్రత్తి కొనుగోలుకు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు చెందిన కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ పై నెమ్మాని గ్రామంలో రైతులకు ఏఈవో విష్ణువర్ధన్ వివరించారు. ప్రత్తి పండించిన రైతులు అందరూ విధిగా కెపాసికిసాన్ అప్లికేషన్ లో అమ్మదలుచుకున్న మార్కెట్ ని సెలెక్ట్ చేసుకుని ,కాటన్ మిల్ ని సెలెక్ట్ చేసుకుని రైతులకు అనుకూలమైన తేదీ , అమ్మబోవు ప్రత్తి క్వింటాలలో నమోదు చేసి స్లాట్ బుక్ చేసుకో వచ్చునన్నారు. అదేవిధంగా ఫోన్ నంబర్ చేంజ్ చేసుకోవాలని అనుకున్నచో లేదా కౌలుకు సంబంధించి నమోదుకి ఏఈవో లను సంప్రదించవచ్చునన్నారు.ఈ యాప్ లో రైతులకు వచ్చే సందేహాల నివృత్తికి మంగళవారం ఉదయం 9 గంటలకు రైతు నేస్తం కార్యక్రమంలో నార్కెట్పల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులు జవాబు ఇస్తారు కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అధికారులు తెలిపారు.

## ఆవుల కళేబరాలు తరలిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో ఆవుల కళేబరాలు తరలిస్తున్న వాహనాలుపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు ఉదయం, రాత్రి వేళల్లో ఎక్కువగా సంచరిస్తూ దుర్వాసనతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి. వెంటనే గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మేము కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురీ అచ్చయ్య పాల్గొన్నారు.

# జాతీయ రహదారులా... మజాకా!

## జాతీయ రహదారులపై పర్యవేక్షణ కరువు...

## ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారులు...

## రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలు..





**ప్రజాపక్షం/ హాలియా:** జాతీయ రహదారుల పై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలు ప్రయాణికుల పాలిట శాపంగా మారాయి. ఒకటి కోదాడ నుంచి జడ్చర్ల వరకు, మరొకటి నకిరేకల్ నుండి రేణిగుంట వరకు రెండు జాతీయ రహదారులు హాలియా మీదుగా వెళుతున్నాయి. వీటిపై పలు ప్రాంతాలలో ఈ వర్షాలకు పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదా రులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగు తున్న జాతీయ రహదారులు పర్యవేక్షణ చేసే అధికారులు కనీసం వాటి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో ఈ రహదారులు మరింత ప్రమాదాలకు కారణం అవుతు న్నాయి. గుంతలు ఏర్పడిన ప్రాంతాలలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టాల్సిన అధికా రులు కనీసం స్పందించకపోవడం గమనించ దగ్గ విషయం. జాతీయ రహదారులపై ఏర్పడ్డ గుంతలతో ప్రమాదాలకు గురవుతున్న ఆయ ప్రాంతాలవాసులే ఆ గుంతలను తాత్కాలి కంగా పొడుస్తున్నారు. ఒక రెండు రోజులు మాత్రమే పనిచేసే ఈ తాత్కాలిక మరమ్మతు వర్షాలు పడంగానే యధావిధిగా పెద్ద గోతులు గా మారుతున్నాయి. నిడమనూరు మండలంలోని బొక్కమంతలపాడు గ్రామం వద్ద ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడి వాహ నదారులు నిత్యం ప్రమా దాల బారిన పడుతు న్నారు. ఈ ప్రమాదాలు చూడలేని గ్రామస్తులు అక్కడ తాత్కాలికంగా మరమ్మ తులు చేశారు. కానీ ఈ వర్షాలకు ఆ మరమ్మత్తులు మరింత దెబ్బతిని ఇంకా పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో పాటు అనుముల మండలం చెక్పోస్ట్ వద్ద, హాలియా వాగు పై ఏర్పాటు చేసిన బ్రిడ్జి మీద పలు ప్రాంతాలలో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతోపాటు హాలియా పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద కూడా ఇలాంటి గుంతలే ఏర్పడి ప్రమాదాలకు కారణం అవుతు న్నాయి. బ్రిడ్జిలపై పడ్డ గుంతలను స్థానిక పోలీసులు పలుమార్లు తాత్కాలిక మర మ్మతులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ఈ గుంతల వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. జాతీయ రహదారులైన వీటిని పర్యవే క్షించి ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరగ కుండా చూడాల్సిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు శాపం అవు తుంది. అందువలన ఈ జాతీయ రహదారుల నిర్వహణను చేపట్టే అధికారులు తక్షణం వీటికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు నివా రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# రైతులకు ఆత్మ కమిటీ పాలకమండలి అందుబాటులో ఉండాలి

## ఆత్మ పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన మత్తూరు వెంకటేశ్వరరావుతో పాటు నియోజకవర్గంలోని ఐసదు మండలాలకు చెందిన 25 మంది డైరెక్టర్లు సోమవారం వైరా వ్యవసాయ మార్కెట్ నందు జరిగిన ప్రమా ణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా వ్యవసాయశాఖ ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ ఆత్మ చైర్మన్‌గా మట్టూరు వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం 25 మంది డైరెక్టర్లను కూడా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన ఆత్మ కమిటీ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఆత్మ కమిటీ రైతులకు అందుబాటులో ఉంటూ లాభదాయకమైన పంటలు సాగు చేసేవిధంగా సూచనలు, సలహాలు రైతాంగానికి ఇస్తూ ఉండాలని తెలంగాణలో ఇందిరమ్మ పాలన వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రైతు చల్లగా ఉంటే రాష్ట్రం చల్లగా ఉంటుందని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున రుణమాఫి కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి మంజు ఖాన్, వ్యవసాయ అధికారి బాలాజితో పాటు కారేపల్లి, ఏన్కూరు వ్యవ సాయ అధికారులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, యర్రా బాబు, బొంతు రాంబాబు, చెరుకూరు చల పతిరావు, సురేందర్, ఫణితి సైదులు, మచ్చా బుజ్జి, డాక్టర్ కాపా ముర ళీకృష్ణ, దార్న రాజశేఖర్, పొదిలి హరినాథ్, వీరంశెట్టి సీతారాములు, కట్ల సంతోష్, పగడాల మంజుల, సూర్యదేవర శ్రీధర్, వుంద్రు శ్యామ్‌బాబు, పలువురు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీ పురం, కొర్ల గూడెం గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని అమ్ముకొని లాభాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీ ల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రూప, ఏపిఎం అశోక రాణి, ఐకెపి వివోఏలు కొనుగోలు కేంద్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలోని తాజ్పూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న పెద్ద పెద్ద చెట్లను అక్రమంగా చెట్లు నరికిన(దేవాలయ కమిటీ వాళ్ళు) వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కులు డా.ర్యాకల శ్రీనివాస్ అన్నారు. సోమవారం అటవీశాఖ అధికారులకు గ్రామస్తుల ఆధ్వ ర్యంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఆ కల పను దాదాపు రూ.2000లకు అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయం గ్రామస్తు లకు గాని అటవీశాఖ అధికారులకు గాని ఎలాంటి సమాచార ఇవ్వకుండా అక్రమానికి పాల్ప డుతున్నారని ప్రతి ఏటా 20,000 మంది భక్తులు ఉత్సవాల్లో పాల్గొంటారని, వచ్చిన భక్తులు ఆ చెట్ల కింద సేద తీరేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న మొంథా తుఫాన్

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారింది. రాగల 48 గంటల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో భారీ వర్షాలు కురవడంతో పాటు 70 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు పంటలకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. వరి కోతలు కోయవద్దని ఇతర వ్యవసాయ పనులకు సంబంధించి వర్షాలకు దెబ్బతినకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని గంటకు 70 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయవచ్చునని అధికారులు తెలిపారు.

# పిఎం శ్రీ పేరుతో కేంద్రం ఎన్ఇపి అమలు చేయడం సరైంది కాదు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కేంద్రంలోని నేరంద్రమోడి ప్రభుత్వం పిఎం శ్రీ పేరుతో నూతన విద్యావిధానాన్ని (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి))అమలు చేయడం సరైంది కాదనీ, కాషాయం పార్టీ విద్యార్థుల్లో కూడా మత తత్వాని నింపేందుకు కుట్రలు చేస్తోందని, వెంటనే ఎన్ఇపి విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపటాటరు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 202223 నుండి 202627 ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా పిఎం శ్రీ సుమారుగా 14500 పాఠశాలలను నెలకొల్పాలని ప్రాథమిక విద్య నూతన విధానం ద్వారా మతతత్వ బోధనలు చేయాలని తలపెట్టారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం దీనిని పునరాలోచన చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, ప్రగతిశీల మేధావి వర్గం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం సరైంది కాదని చెబుతున్నారని, దీనిని రద్దు చేయాలని తొలినాళ్ల నుండి ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్ఇపిని రద్దు చేయకుంటే దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు మహూబి, మానస నాయకులు రాహుల్, మన్విత, వసంత తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల సమీపంలో మద్యం షాపులు, బెల్టు షాపులు నియంత్రించండి

**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని ఐటిడిఏ రోడ్‌లో గల వైఎస్ఆర్ నగర్ సమీపంలో మద్యం దుకాణాలు, వాటికి అనుసందానంగా బెల్టు షాపులు లేకుండా సహకరించాలని కోరుతూ వైఎస్ఆర్ కాలనీకిచెందిన పలువురు సోమవారం ఐటిడిఏ పిఓ రాహుల్‌కు గిరిజన దర్బార్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గుడి, బడి కూడా ప్రక్కనే ఉన్నాయని, అదే విధంగా గిరిజన మ్యూజియం కూడా ఉందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గిరిజన మ్యూజి యానికి పెద్ద ఎత్తున యాత్రికులు, భక్తులు వస్తున్నారని, విద్యార్థినీ విద్యార్థులు,స్థానికులు సైతం నిత్యం సంచరిస్తున్నారని, మద్యం దుకాణాలు ఇక్కడ ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతున్నా యని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మద్యం షాపులు, బెల్టు షాపులు కాలనీ, గుడి,బడికి సమీపంలో లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు చంద్రశేఖర్, బాలయోగి, కృష్ణారావు, రవి,చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీరాముని దర్శనార్థం వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే కరకట్ట గోదావరి తీరంలో పరిశుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు. సోమవారం గోదావరి కరకట్ట ప్రాం తంలో సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట, రెవెన్యూ,గ్రామ పంచాయితీ, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని తడి పొడి చెత్త సేకరణ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లా డుతూ గోదావరికి వచ్చే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వస్తుంటారని కరకట్ట, గోదా వరి స్నానఘట్టాలు పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులు మెచ్చుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వార్డుల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులోనే వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేక రణ విషయంలో ప్రజలు గ్రామపంచాయితీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. భద్రా చలం పుణ్యక్షేత్రంలో పరిశుభ్రత ఉట్టిపడేలా చూడాలని, ఇందుకు ప్రజల భాగ స్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు.